# Exhibit D

# ఛాయస్ కార్మికుల వేతనాల సమస్యకు పరిష్కారం

## -పోలీసుల సమక్షంలో చెల్లించిన కాంట్రాక్టరు

అయినవిల్లి నుంచి వైభవ్ న్యూ గోదావరి ప్రతినిధి శ్యామ్: కాంట్రాక్టరు తప్పిదం కారణంగా కార్మికులకు అందని వేతనాలను పోలీసుల సమక్షంలో అందేలా ఛాయస్ రొయ్యల కంపెనీ యాజమాన్యం చర్యలు చేపట్టింది. బుధవారం వేతనాలు అందని కార్మికులందరికీ చెల్లించే ఏర్పాటుచేశామని ప్రకటించింది. వివరాల్లోకి వెళితే... అయినవిల్లి మండలం పోతుకుర్రు గ్రామంలో కేరళ రాష్ట్రానికి చెందిన ఛాయస్ రొయ్యల కంపెనీలో కార్మికులు పనిచేస్తుంటారు. అయితే తమకు వేతనాలు చెల్లించడంలేదంటూ కొందరు కోనసీమ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదుచేశారు. దీనితో అధికారులు రంగంలోకి దిగారు. అయితే కూలీలకు సంబంధించిన కాంట్రాక్టరుకు ప్రతి నెలా వేతనాల మొత్తం సక్రమంగానే చెల్లిస్తున్నామని, కాంట్రాక్టరు తప్పిదం కారణంగానే వారికి వేతనాలు అందడంలేదని ఛాయస్ కంపెనీ యాజమాన్యం పేర్కొంది. ఈమేరకు కంపెనీ హెచ్ ఆర్ ద్వారా కాంట్రాక్టరును పిలిపించిన యాజమాన్యం వర్కర్లతో చర్చలు జరిపింది. అయినవిల్లి ఎస్సై సురేష్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన చర్చల్లో వేతనాల చెల్లింపునకు కాంట్రాక్టరు అంగీకరించారు. దీనితో ఎస్సై సురేష్‌బాబు సమక్షంలో పోలీసు స్టేషనులో కార్మికులకు వేతనాలు చెల్లించారు. భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు జరగకుండా కంపెనీ యాజమాన్యం చర్యలు తీసుకుంటుందని యాజమాన్యం తెలిపింది.